# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మంగళవారం 05 ఆగష్టు 2025


## బంగారు పతకం సాధించిన వీఆర్వోకు సన్మానం

రాజంపేట, ఆగస్టు4 ప్రభాతవా ర్త



వీఆర్వో జగదీష్‌ను సన్మానిస్తున్న కలెక్టర్,జాయింట్ కలెక్టర్

జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్ ను సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌లు సన్మానించారు. ఇటీవల నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని జగదీష్ సాధించాడు. ఈ విషయం తెలిసి విఆర్ఓ, జగదీష్‌తో పాటు కోచ్ ఆనంద్ ను కూడా కలెక్టర్, జేసీలు సన్మానించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాక్సింగ్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు పొందిన ఎం.జగదీష్ క్రీడలలో ఎంతోమందికి ఆదర్శప్రాయమన్నారు. అన్నమయ్య జిల్లా యువత జగదీష్ ను ఆదర్శంగా తీసుకొని అన్ని రకాల క్రీడలలో ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. జగదీష్ కు శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దిన కోచ్ ఆనంద్ ను కూడా ఈ సందర్భంగా సన్మానించి, మరింత మంది క్రీడాకారులను ఈ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు.

## నేడు ఒంటిమిట్టకి మంత్రి మండిపల్లి రాక

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఒంటిమిట్ట మండలానికి రానున్నారు. జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట మండల పరిధిలోని పెన్న పేరూరు గ్రామములో మంగళవారం ఉదయం 11 గంటలకు రాజంపేట పార్లమెంటు ఇంచార్జి చమ్మర్థి జగన్ మోహన్ రాజు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి గెలుపు కోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం, సమావేశం చేపట్టనున్నారు. మండల పరిధిలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

### అన్నమయ్య ప్రాజెక్ట్ డయా ఫ్రం వాల్

# భౌతిక స్థితి ఏమిటి?

### నివేదిక కోరిన నిపుణుల కమిటీ... ఎర్త్ డ్యాం గ్యాలరీ ప్రాంతంలోనే మరో స్పిల్ వే నిర్మాణం

రాజంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:

అన్నమయ్య ప్రాజెక్ట్ డయా ఫ్రం వాల్ బధ్రంగా ఉందా లేదా ఉంటే ఏ పరిస్థితిలో ఉంది నివేదిక పంపాలని రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం నియమించిన నిపుణుల కమిటీ నివేదిక కోరింది. ఈ మేరకు నిపుణుల కమిటీ నుంచి సమాచారం జిల్లా జలవనరుల శాఖకు సమాచారం అందింది. ఈ మేరకు అన్నమయ్య ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయచంద్రా రెడ్డి డయా ఫ్రం వాల్ నిర్మాణం పరిస్థితి తెలుసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. నిపుణుల కమిటీ సూచన మేరకు ఓ ఐఐటీ ప్రొఫెసర్‌తో సంప్రదింపులు జరిపారు. త్వరలోనే ఐఐటీ నిపుణుడు అన్నమయ్య ప్రాజెక్టు డయా ఫ్రం వాల్‌ను పరిశీలించనున్నట్లు సమాచారం. డయా ఫ్రం వాల్ ఎర్త్ డ్యాం గ్యాలరీ కొట్టుకుపోయిన తర్వాత ఎంత లోతు వరకు దెబ్బతిని ఉంటుందో కనుక్కోవాల్సి ఉంది. ఎర్త్ డ్యాం కొట్టుకుపోయిన తర్వాత నదీ పై భాగంలో 6మీటర్ల వరకు డయా ఫ్రం వాల్ కొంత వరకు దెబ్బతిని ఉండవచ్చని ప్రాజెక్టు ఇంజనీర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే వరద ఉధృతి ధాటికి పెద్దఎత్తున డయా ఫ్రం వాల్ దెబ్బతిని ఉంటే మరళా నిర్మించాల్సి పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే డయా ఫ్రం వాల్ భౌతిక స్థితిని తెలుసుకునేందుకే ఓ సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి కనుక్కోనున్నారు. ఇదిలా ఉండగా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంలో భాగంగా దాదాపు ఇప్పుడున్న స్పిల్ వేకు తోడుగా మరొక స్పిల్ వే నిర్మించడం దాదాపు ఖాయం అని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. రెండు స్పిల్‌వే లకు తోడుగా ఎన్ని గేట్లు ఏర్పాటుచేయడం ద్వారా ప్రాజెక్టు వచ్చే ఇన్ ఫ్లోను సేఫ్‌గా బయటకు పంపవచ్చు అన్న విశయమే పరిశీలన జరుగుతోంది. ఎర్త్ డ్యాం కొట్టుకుపోయే ముందు వరకు ప్రాజెక్టుకు 3.26 లక్షల ఇన్ ఫ్లో వచ్చినట్లు సమచారం. ఆ తర్వాత ఎర్త్ డ్యాం కొట్టుకు పోవడంతో ఇన్ ఫ్లో లెక్కలు పక్కాగా ప్రాజెక్టు అధికారుల వద్ద లేనట్లు తెలుస్తోంది. కాంక్రీట్ డ్యాం నిర్మించి ఎక్కువ గేట్లు ఏర్పాటుచేయడం ద్వారా గతంలో అంచనా వేసిన 8.23లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల సామర్థ్యంతో డిజైన్ ఖరారు చేసిన కడప, రేణిగుంట జాతీయ రహదారిపై చెయ్యేరు నదిపై నిర్మించిన హైలెవెల్ వంతెన తట్టుకోగలదా అన్న పరిశీలన కూడ జరిగినట్లు సమాచారం. ఇకపోతే ప్రస్తుతం ఉన్న స్పిల్ వే అప్పటికి అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం స్పిల్ వేను నిర్మించారు. తాజాగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానం మేరకు మార్పులు చేసే అవకాశాన్ని కూడ పరిశీలిస్తున్నారు. ప్రాజెక్టు గేట్ల స్టెంత్‌ను కూడ పరీక్షించనున్నారు. 5వ గేటు కొంత వరకు తుప్పు పట్టి ఉందని నిపుణుల కమిటీ గుర్తించినట్లు తెలిసింది. ఏదిఏమైనా ప్రస్తుతం స్పిల్‌వేకి కుడివైపున కొండ ప్రక్కన ఎర్త్ డ్యాంలో నిర్మించిన గ్యాలరీ వద్దనే కొత్త స్పిల్ వే నిర్మాణం జరగవచ్చని ప్రాజెక్టు ఈఈ జయచంద్రా రెడ్డి 'వార్త' కు తెలిపారు. ఎర్త్ డ్యాం గ్యాలరీలోకి బురద కూరకు పోయి లోనికి వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు. ఎర్త్ డ్యాం గ్యాలరీ పరిసర ప్రాంతాలలో నిపుణుల కమిటీ పరిశీలించిందని తెలిపారు.



అన్నమయ్య ప్రాజెక్టులో డయా ఫ్రం వాల్ ఉన్న ప్రాంతం ఇదే

### రాజంపేట ,మదనపల్లె

# సబ్ కలెక్టర్ల బదిలీ

### కొత్తగా రాజంపేటకు భావన ,మదనపల్లెకు కళ్యాణి

రాజంపేట, ఆగస్టు4 ప్రభాతవార్త



హెచ్ఎస్ భావన



చల్లా కళ్యాణి

అన్నమయ్య జిల్లాలో ఇద్దరు సబ్ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాజంపేట సబ్ కలెక్టర్ గా కర్ణాటక రాష్ట్రానికి చెందిన హెచ్ఎస్ భావనను నియమించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ గా చల్లా కళ్యాణిని నియమించారు. వీరిద్దరూ యూపీఎస్సీ 2023 బ్యాచ్ లో ఐఎఎస్ గా ఎంపికయ్యారు. హెచ్ఎస్ భావన కర్ణాటకలోని బెల్గాం విశ్వేశ్వరయ్య యూనివర్సిటీలో ఈసీఈ పూర్తి చేశారు. ఐఎఎస్ గా అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంకు సాధించారు. మరోవైపు మదనపల్లె సబ్ కలెక్టర్గా బదిలీ అయిన చల్లా కళ్యాణి అఖిలభారత స్థాయిలో 285 ర్యాంకు సాధించారు. సామాజిక మాధ్యమాలపై ఆమెకు ఎంతో పట్టు ఉంది. పలు ఇంటర్వ్యూలు కూడా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు మంది సబ్ కలెక్టర్లకు పోస్టింగ్ ఇచ్చారు. వీరంతా ముసలిలోని లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీలో శిక్షణ పొందారు. కాగా మదనపల్లె సబ్ కలెక్టర్ పనిచేస్తున్న మేఘ స్వరూప్, రాజంపేట సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్న వైఖోమ్ నైదియా దేవి లు దంపతులు. ఆమె మెటర్నటీ లివ్ పై వెళ్లేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. అయితే భార్యాభర్తలు ఇద్దరికి ఇంకా పోస్టింగ్ ఎక్కడా ఇవ్వలేదు.

### ప్రజాస్వామ్యబద్ధంగా

# ఏకగ్రీవాలు సాధించారా ?

### శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

పులివెందుల,ఆగస్ట్ 4 , ప్రభాత వార్త:



పులివెందులలో వార్డు మెంబర్ గా కూడా ఓడిపోయిన చరిత్ర వైఎస్ కుటుంబ సభ్యులందని వాస్తవాలు తెలియకుండా మాజీ ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడడం తగదని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం తన నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ పులివెందుల పంచాయతీగా ఉన్న సమయంలో రాజారెడ్డి సతీమణి జయమ్మ వార్డు మెంబర్ కూడా ఓడిపోయిన విషయాన్ని, వైయస్ విజయమ్మ విశాఖలో ఎంపీకి ఓడిపోయిన విషయాన్ని ఎమ్మెల్యేగా పోటీ చేసి వైయస్ లేక ఓడిన విషయాలను రాంప్రసాద్‌రెడ్డి మరిచిపోయి మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో రాజకీయ సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి చిన్న ఎలక్షన్ను రాష్ట్ర ఎలక్షన్ గా తెదేపా మార్చిందని రాంప్రసాద్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని, మరి గతంలో ఆళ్లగడ్డలో భూమా నాగిరెడ్డి మృతి చెందినప్పుడు, తిరుపతిలో దుర్గాప్రసాద్ మృతి చెందినప్పుడు మీరు సాంప్రదాయాలు పాటించారని ప్రశ్నించారు. పులివెందులకు పోలీసులకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని అనడం ఏ మాత్రం సబబు కాదని 2019 నుంచి 2024 వరకు ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించారనీ గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పగలవా అని ప్రొద్దుటూరులో నీవు నీ బామ్మర్ది చేసిన అరాచకాలతో భయపెట్టి మున్సిపాలిటీని ఏకగ్రీవం చేసుకోలేదా అని కుటుంబంలో నామినేషన్ వేసిన కౌన్సిలర్ల ఇంటి మీదికి దాడులు చేసి వారితో ఉపసంహరణ చేయించింది వాస్తవం కాదా అని ఇక్కడ నామినేషన్ వేయించకుండా పోలీసులు అడ్డుపెట్టుకుని నామినేషన్ పత్రాలను చించి వేసిన విషయాన్ని మరిచావా అని రాంప్రసాద్ రెడ్డిని ప్రశ్నించారు. కానీ తెదేప అధికారంలోకి వచ్చిన వెంటనే స్వేచ్ఛ వాతావరణాన్ని కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహిస్తోందని అందుకు నిదర్శనమే ఒంటిమిట్టకు 24 నామినేషన్లు పులివెందులకు 12 నామినేషన్లు పడ్డాయి అన్నారు. పులివెందుల ప్రజలు నిజంగా విశ్వాసం ఉన్నవాళ్లేనని కానీ 2019 నుంచి 2024 మధ్య ప్రజల యొక్క విశ్వాసానికి విఘాతం కలిగించారని నిజంగానే ఈ ఎన్నికలు వైఎస్ కుటుంబ అహంకారానికి పులివెందుల ప్రజలకు మధ్య జరుగుతున్న పోటీనేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాంప్రసాద్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవుపలికారు. ఈ కార్య క్రమంలో జిల్లాపార్లమెంట్ కార్యదర్శి బుజ్జ మైసూరా రెడ్డి తెలుగుయువత కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుత్తని వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### పీలేరు మాజీ సర్పంచ్ తమ్ముడు షాజహాన్ మృతి... కుమారుని పరిస్థితి విషమం



ప్రమాదంలో కారు నుజ్జు అయిన దృశ్యం

పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త:

పీలేరు మాజీ సర్పంచి (రెండు సార్లు) అత్తార్ షేక్ హుమయూన్, షాజహాన్, అక్బర్, జహంగీర్ అనే నలుగురు కుమారులు. ఈ పేర్లను బట్టి వీరిని మొగల్ బ్రదర్స్ అని పిలిచేవారు. అందరితో కలుపుగోలు తనంగా ఉండే హుమయూన్ తండ్రి వారసత్వంగా రాజకీయ రంగ ప్రవేశం చేసి రెండు సార్లు పీలేరు మేజర్ పంచాయతీ సర్పంచిగా పని చేసిన అనుభవంతో ప్రజలకు సుపరిచితుడు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ పీలేరులో చికిత్స చేయించుకున్నారు. మెరుగైన వైద్యం చేయించుకోవడానికి చెన్నైకి వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలో సోమవారం ఆయన తన సోదరుడు కుమారుడు హబీబ్, సోదరుడు సాజహాన్ కారులో చెన్నైకి బయలుదేరారు. తిరుత్తని సమీపంలో ఆగి ఉన్న కంటైనర్ను ఢీ కొనడంతో ఈయనతో పాటు సోదరుడు సాజహాన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ ఈయన కుమారుడు హబీబ్ చైన్నైలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలపారు.

#### పీలేరులో తీవ్ర విషాదం

సహజంగా హుమహూన్ చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరితో కలుపుగోలు తనంగా ఉండేవారు. ఈయన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడని తెలియడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ అభిమానులు, వ్యక్తిగత అభిమానులు, శ్రేయోభిలాసులు అందరూ విషాదంలో మునిగిపోయారు.

#### మరణంలోనూ వీడని అనుబంధం



మాజీ సర్పంచ్ హుమయూన్



షాజహాన్

హుమయూన్ బ్రదర్స్ అందరూ కలిసే ఉంటున్నారు. కుటుంబ వ్యవహారాలు, వ్యాపార లావాదేవీలు కలిసి కట్టుగా చేస్తారు. 30 ఏళ్ల కిందట నాల్గవ తమ్ముడు ఆక్బర్ వాల్మీకిపురం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు వీరికి వెంటాడుతుండడంతో అన్నదమ్ములిద్దరూ మృత్యువాత పడడంతో కుటుంబాన్నే కలచివేస్తోంది.

#### మాజీ సర్పంచ్ కుటుంబానికి మంత్రి పరామర్శ



పీలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పీలేరు మాజీ సర్పంచ్ హుమాయూన్ భాషతోపాటు ఆయన తమ్ముడు షాజహాన్ భాష, తిరుత్తని రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధితులతో ఫోన్లో పరామర్శించటమే కాకుండా తిరుత్తని వైద్యశాల సిబ్బందితో అక్కడి అధికారులతో మాట్లాడి మానవత్వాన్ని చాటుకోవటంతో పలువురు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని అభినందిస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో సర్పంచ్ గా పని చేసిన హుమాయూన్ అందరికీ పరిచయిస్తుడు కావడంతో స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి బాధితులతో మాట్లాడడమే కాకుండా మృతుడు హుమయన్ భాష తమ్ముడు జహంగీర్ భాషకు ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు దిగ్భ్రాంతి కి గురై బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ తమిళనాడులో ఉన్న తిరుత్తని వైద్య సిబ్బందితో మాట్లాడటమే కాకుండా అధికారులు అనధికారులతో ఫోన్లో సంప్రదించి క్షతగాత్రులకు తక్షణమే సాయం అందించాలని ఆయన కోరినట్లు జహంగీర్ భాష తెలిపారు.

## జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో మారెడ్డి లతారెడ్డి

పులివెందుల,ఆగస్ట్ 4,ప్రభాత వార్త:

పులివెందుల మండల పరిధిలో కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచార జోరును పెంచింది. సోమవారం కడప జిల్లా ఇంచార్జి బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ పులివెందుల మండలంలోని ఎర్రిపల్లె, తుమ్మలపల్లె గ్రామాలలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,బీజేపీ శాసనమండలి సభ్యుల ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ శశి భూషణ్ రెడ్డి,జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి లతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ జడ్పిటిసి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి తెదేపాను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల్లో సంతోషం పెరిగిందని ఇప్పటికే పింఛన్ 4వేలకు పెంచి ఇవ్వడం జరిగిందని, ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగిందని, ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద ప్రతి ఒక్క విద్యార్థికి 13 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు కూడా అమలు కానుందని రైతు సుఖీభవ కూడా అకౌంట్లో జమ అవుతున్నాయని ఇలా ఒక వైపు సంక్షేమ పథకాల అమలు చేస్తూ మరోవైపు రాష్ట్ర అభివృద్ధి వైపు పరుగులెడుతోంది అన్నారు. పులివెందుల లో జగన్ ముఖ్యమంత్రి అయిన ఐదు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి ఏమి లేదని ఒక్కసారి తెదేపాన్ని గెలిపించండి పులివెందుల అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతామని వారు ప్రజలను కోరారు. జడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు ఎర్రిపల్లి , తుమ్మలపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధుల పై రివ్యూ మీటింగ్

కడప ఆగస్ట్ 4,ప్రభాత వార్త:

ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఇన్చార్జి చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి యెన్.శాంతి, వారి సూచనల మేరకు సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కడప కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు ఎమ్ శాంత, ఎన్.చంద్రకాంతమ్మ, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పి.మనోహర్, ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ పాల్గొన్నారు.



## శంకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి రాఘవలతో ప్రాణహాని ఉంది

పులివెందుల, ఆగస్ట్ 4, ప్రభాత వార్త:

వైసిపి నాయకులు దేవ్ రెడ్డి శంకర్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి, ఎంపీ పీఏ రాఘవరెడ్డి ల వలన ప్రాణహాని ఉందని మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి సోమవారం పులివెందుల డిఎస్పి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి డిఎస్పి మురళి నాయక్ వివరిస్తూ మండల ఉపాధ్యక్షు డినీ అయిన నేను వైసీపీలో ఉండి ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు అనేక అభివృద్ధి పనులు చేశానని కానీ వైకలోని పెద్దలు నాపై అసూయ పెట్టుకొని నన్ను పలు విషయాల్లో ఇబ్బందులు పెట్టారనీ, అవమానాలు భరించలేక టిడిపి చేస్తున్న సంక్షేమ పథకాలకు మెచ్చి గత శనివారం సాయంత్రం పులివెందుల టిడిపి ఆఫీస్ లో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో కూటమి నాయకత్వంలోని టిడిపి పార్టీలో చేరడం జరిగిందని ఇది మనసులో పెట్టుకొని ఎన్నికల సమయంలో నీవు ఇలా చేస్తే పార్టీ పరువు, మా పరువు తీయడం పద్ధతి కాదని వైయస్ భాస్కర్ రెడ్డి ,దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి, పి.ఏ రాఘవరెడ్డి నన్ను తీవ్ర పదజాలం తో బెదిరించడం మొదలుపెట్టారన్నారు.నా మొబైల్ (8179967573)కి వారి మొబైల్ లో నుండి ( 9032254445,9100009839,8096033339)తదితర నెంబర్లతో అనేక సార్లు ఫోన్ చేసి బెదిరించడం మొదలుపెట్టారనీ నాకు ఫోన్ చేసి నీ అంత చూస్తామని బెదిరించారనీ. ఇందుకు సంబంధించి వారి మొబైల్ నుండి నా మొబైల్ కు అనేకసార్లు ఫోన్లు చేసిన లిస్టు నా మొబైల్లో ఇప్పటికీ సంక్షిప్తంగా ఉందినీ వారి మొబైల్ నుండి నేను ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మా గ్రామానికి చెందిన తుమ్మల గంగాధర్ రెడ్డి ( 6281702936) నాకు ఫోన్ చేసి బెదిరించాలని ప్రయత్నం చేశాడనీ అతని ఫోను కూడా నేను లిఫ్ట్ చేయలేదన్నారు. పరిశీలించి అతని పైన కూడా పై ఫోన్ నంబర్లను పరిశీలించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, వీరందరూ నన్ను ఏదో విధంగా భౌతికంగా నిర్మూలించాలని ఆలోచిస్తున్నట్లు నాకు సమాచారం అందిందనీ వీరి ముగ్గురి నుండి నాకు ప్రాణ ఉందని రక్షణ కల్పించాలనీ డీఎస్పీ నీ కోరారు. అనంతరం విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డిఎస్పి మురళి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## స్వామివారికి విరాళ అందచేసిన యువ జంట..

సుండుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆరోగ్య పురంలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి గాను ముడుంపాడు గ్రామం పరిబండ బిడికిలో నివాసం ఉన్న కీర్తిశేషులు శ్రీమతి శ్రీ మంగమ్మ సుబ్బరాయుడు నాయక్ కుమారుడు శ్రీమతి శ్రీ అంజన శేఖర్ నాయక్ బెంగళూరు లో ఉద్యోగరీత్యా పనిచేస్తున్న శేఖర్ నాయక్ దంపతులు దేవాలయ అభివృద్ధి గారు 10116 రూపాయలు చందాగా ఇచ్చారని ఆలయ అర్చకుడు అమృనాయక్ తెలియజేశాడు.



## స్కానింగ్ సెంటర్ పరివేక్షణ



**కాశినాయన ఆగస్టు 04 ప్రభాతవార్త :**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ కె, మరియు ఎస్వి.విస్ ఆసుపత్రి లో స్కానింగ్ సెంటర్ సందర్శించిన ఉపవైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వి. మల్లేష్, మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకము ప్రైవేట్, గవర్నమెంట్ ఆసుపత్రి నందు స్కానింగ్ సెంటర్ నందు ఆడ మగ అనే లింగ నిర్ధారణ చేసినట్లయితే చర్యలు తీసుకొనబడునని, డాక్టర్కు జైలు శిక్ష మరియు జరిమానా విధించబడును అదేవిధంగా ప్రోత్సహించిన వారిని కూడా జరిమానా జైలు శిక్ష ఇవ్వడని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ ఆడ మగైనా ఇద్దరు సమానులే అని ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదంతో ఆడపిల్లలను మగవారితో సమానంగా చూసి ఆడపిల్లల యొక్క నిష్పత్తిని సమాజంలో పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ ఈ. మహేశ్వర్ రెడ్డి డాక్టర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం అయినది.

## ఇంజనీరింగ్ విద్య భవిష్యత్తుకు బలమైన పునాది



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
ఇంజనీరింగ్ విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాలలో అడుగుపెడుతున్న మొదటిరోజే లక్ష్యాలను ఖరారు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమను తాము నిరంతరం మెరుగుపరుచుకొంటూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు అవ్వాలనే దిశగా నడవాలన్నారు. కళాశాల వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాము మాట్లాడుతూ కళాశాలలో పాఠ్యపద్ధతులు, ప్రయోగిక శిక్షణలో సమతుల్యత చాలా ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. డీన్ అకడమిక్స్ డాక్టర్ వివిఎన్.భాస్కర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని ప్రాజెక్టులు, ఇంటర్నషిప్ల పరిశోదనల్లో పాల్గొనడం ద్వారా మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. డాక్టర్ అమరనాథ్రెడ్డి మాట్లాడుతూ మొదటి సంవత్సరం అనేది విద్యార్థులకు బేసిక్ పౌండేషన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామ్మోహన్రెడ్డి, అధ్యక్షులు నాగమల్లారెడ్డి నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుండెపోటుతో టిడిపి నాయకుడు తిమ్మయ్య మృతి

**పెద్దమండెం ఆగస్టు 4 ప్రభాతవార్త**
మండలంలోని వద్దేపల్లి కు చెందిన రేపల్లె తిమ్మయ్య (65) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సోమవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో గుండెపోటుతో మృతి చెందారు 19 83 నుండి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు తెలుగుదేశం పార్టీకి ఎంతో సేవ చేసి అధిష్టానం నుంచి కూడా మంచి గుర్తింపు పొందారు గత ప్రభుత్వంలో తిమ్మయ్య టిడిపి నాయకుడని ఇతనికి రావలసిన సంక్షేమ పథకాలను కూడా రానీయకుండా వైసిపి నాయకులు రద్దు చేశారు ఎన్నో ఇబ్బందులు పాలు చేశారు అయినా ఓర్చుకొని తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ఎన్నో సేవలు చేశారు ఇటువంటి నాయకులు అటాన్ మరణం చెందడంతో కార్యకర్తల్లో నాయకుల్లో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మండల అధ్యక్షుడు జిట్టా రమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు టిడిపి పార్టీకి ఎంతో సేవలు చేశారని ఇటువంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు మండలంలోని నాయకులు కార్యకర్తలు తన నివాసానికి చేరుకుని కన్నీటి పరమతమై నివాళులర్పించారు ఇతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు తిమ్మయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి

## అంగళ్లు లో టెర్రకోట పోటరీలతో సమావేశం



**కురబలకోట ఆగస్టు 4 ప్రభాతవార్త**
తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లులో టెర్రకోట పొటరీ వారితో సమావేశం కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ జనసేన పార్టీ PAC సభ్యులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్కి తట్టివారిపల్లె బైపాస్ వెంగమాంబ సర్కి ల్ వద్ద ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,AMC చైర్మన్ జంగాల శివరామ్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీరమహిళలు. అనంతరం అంగళ్లు వద్ద టెర్రకోట హస్తకళా వస్తువుల ఉత్పత్తి దారులతో పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, AMC చైర్మన్ జంగాల శివరామ్ రాయల్, తంబళ్లపల్లె జనసేన ఇంచార్జి పోతుల సాయినాథ్, తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డి, తంబళ్లపల్లె అబ్జర్వర్ సీడ్ మల్లికార్జున నాయుడు మండల అధికారులు ,జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి టెర్రకోట హస్తకళా వస్తువులను పరిశీలించారు. హస్తకళా కార్మికుల కోసం హైవే మీద స్థలాన్ని కేటాయించి దానిలో రూమ్లు స్టాల్స్ మరియు షెడ్ నిర్మిస్తామని స్థానిక ఎమ్మార్వోని మరియు ఎండివోని మరియు సంబంధిత శాఖ అధికారులను వెంటనే స్థల పరిశీలన చేయవలసిందిగా మరియు నిధులు ఎస్టిమేషన్ వేయాల్సిందిగా తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

**పెండ్లిమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
పెండ్లిమర్రి అంగన్వాడీ కేంద్రం నందు సోమవారం గర్భిణీలకు మరియు బాలింతలకు తల్లిపాల మీద అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీస్ ఎ.శ్రీదేవి మాట్లాడుతూ అమ్మపాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన గంట లోపే తల్లిపాలు బిడ్డకు పట్టించాలన్నారు. ఇందులో ఎన్నో పోషకాలు ఉండి పిల్లలు వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. తల్లిపాల వలన తల్లి, బిడ్డ అనుబంధం పెరుగుతుందని మరియు బిడ్డ పెరుగుదలకు అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలు అందుతాయని వ్యాధి నిరోధకత పెరుగుతుందని అలాగే తల్లికి కూడా రొమ్ము గర్భసంచి క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా నివారిస్తుందని మరియు కుటుంబ నియంత్రణకు కూడా దోహద పడుతుందని తెలిపారు. అంగన్వాడీ సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ ఎల్లవేళలా క్రిమి రహితంగా ఉంటాయని ఆర్థికంగా చాలా ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్గా ఎంపికైన జయరామ్

**రామసముద్రం ఆగస్ట్ 4 ప్రభాతవార్త**
పుంగనూరు మండలం కి చెందిన రామయ్య, రత్నమ్మ దంపతుల కుమారుడు జయరామ్ వీరిది మధ్యతరగతి కుటుంబం. జయరామ్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కుదురుచీమనపల్లి ఆరోగ్య ఉపకేంద్రం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జయరామ్ (సి.హెచ్.ఓ) గా విధులు నిర్వహిస్తూ పోలీస్ ఉద్యోగం కోసం ప్రిపేర్ అయ్యారు.ఆగస్ట్ 1న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో 143వ ర్యాంక్ సాధించి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందారు. కానిస్టేబుల్ గా ఎంపికవ్వడంతో తల్లి, దండ్రులు, స్నేహితులు సహచర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## సంక్షేమ పాలనలో దేశానికే దిక్సూచి సిఎం



పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నిమ్మనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందని ఎమ్మెల్యే షాజహాన్బాషా, టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జె.వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం నిమ్మనపల్లె ఎంపిడిఓ కార్యాలయం నందు నూతనంగా మంజూరైన వితనంతు పెన్షన్లను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆర్జె.వెంకటేష్ మాట్లాడుతూ ఓవైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందన్నారు. మదనపల్లె నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తూ ముఖ్యంగా నిమ్మనపల్లె మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రుపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం నూతనంగా వితంతువులు పెన్షన్ మంజూరు అయిన వారికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రెడ్డప్పరెడ్డి, సుజాత, మునిరత్న సుధాకర్రావు, శ్రీపతి, ఓబుల్రెడ్డి, మాజీ సర్పంచ్లు రమణ, రఫి, రాజానాయుడు, మధు తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లకు సన్మానం



సింగల్ విండో అధ్యక్ష డైరెక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

**పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త :**
పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో నేడు సోమవారం పీలేరు నుండి సింగల్ విండో అధ్యక్షులుగా యల్లెల రెడ్డప్పరెడ్డి, డైరెక్టర్ లుగా పుల్లయ్య, అమానుల్లా ఎన్నికయ్యారు. దాంతో ఎర్రగుంట్ల పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి సొసైటీ కార్యాలయం వద్ద వారికి ఘనంగా శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన యల్లెల రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం కూటమి ప్రభుత్వం అందించే రుణాలు,సంక్షేమ పథకాలు, వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు యంత్రాలు సహకార సంఘం అభివృద్ధికి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతు సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణా రెడ్డి, శివారెడ్డి, యల్లప్ప, ధర్మరాజు, గోవర్ధన రెడ్డి, రమణ, బుజ్జి, రాఘవ రాజు, సుబ్రమణ్యం రాజు, చిన్నప రెడ్డి, మురళీ, పరమేశ్వర రాజు, అశోక్, కప్పరం చంద్రయ్య రైతులు పాల్గొన్నారు.

## ఈ విజయం వైఎస్ ఫ్యామిలీపైన

**జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
గత రెండు రోజుల క్రితం పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై కూటమి ప్రభుత్వంపై దమ్ము గురించి మాట్లాడారు. సోమవారం కూటమి నాయకుడు గోన పురుషోత్తంరెడ్డి ముద్దనూరు రోడ్డులోని శ్రీనివాస కన్స్ట్రక్షన్ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసలు 2024లో జరిగిన ఎన్నికల్లో వైఎస్.అవినాష్రెడ్డి రెండు సార్లు ఎంపీగా ఉండీ ఎమ్మెల్సీగా రామసుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా సుధీర్రెడ్డి ముగ్గురితో పాటు దేవగుడి వాళ్ల అల్లుడైన మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి అందరూ కలిసి పోటీ చేస్తే అవినాష్రెడ్డిపైన భూపేష్రెడ్డి పోటీ చేస్తే 5600 మెజార్టీ వచ్చింది. అలాగే సుధీర్రెడ్డిపైన పోటీ చేస్తే ఆదినారాయణరెడ్డికి 18600 మెజార్టీ వచ్చింది. అది దమ్ము అంటే ఈ విజయం వైఎస్ ఫ్యామిలీ పైన అని గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉదాహరణకు ప్రభుత్వం నుంచి వచ్చిన పనులు సొంత డబ్బులతో చేసిన తారురోడ్లు, సిమెంటు రోడ్లు అలాగే పట్టణంలో రోడ్లు, లేడీస్ హాస్టళ్లు, బాయ్స్ హాస్టళ్లు సీట్లు దొరకడం లేదు. మార్కెట్ ఎక్స్చేంజ్ ఆఫీసు టిడ్కో ఇళ్ల వద్ద రోడ్లు సీఎం చంద్రబాబు నాయుడు వచ్చిన తరువాత రూ.30 కోట్లు మంజూరు చేశారు. అందులో రూ.18 కోట్లు జమ్మలమడుగుకు, రూ.12 కోట్లు ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి మిగతాది జమ్మలమడుగు మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది. దీంతో పాటు నీళ్ల ట్యాంకు, పైపులైన్లు డ్రైనేజీ పూర్తి చేయడం జరుగుతుంది. రామసుబ్బారెడ్డి కానీ, సుధీర్రెడ్డికి ఏ హాస్టల్ అయినా తనిఖీ చేశారా? విద్యార్థులకు ఏ వసతులు కావాలని అడిగారా ఇప్పుడు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్రెడ్డి తాలూకాలో ఉండే బాలికల హాస్టళ్లను, బాలుర హాస్టళ్లను దాదాపు 10 సార్లు తనిఖీలు చేసి పిల్లలకు కావాల్సిన వసతులు సమకూర్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## పులివెందులలో జగన్ కు మరో షాక్

**పులివెందుల, ఆగస్ట్ 4,ప్రభాత వార్త:**
వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాగ పులివెందులలో మరో షాక్ తగిలింది. జడ్పిటిసి ఉప ఎన్నిక వేల షాక్ మీద షాక్ తగులుతోంది. రూరల్ పరిధిలో ప్రభావితం చేసే నాయకులు ఒకరు తర్వాత ఒకరు ఫ్యాన్ వదిలి సైకిల్ ఎక్కుతున్నారు. సోమవారం టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకట్రామిరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో అమరావతిలోని సీఎం క్యాం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ కొత్తపల్లి గ్రామానికి చెందిన పుష్పగిరి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి తెదేపాలో చేరారు. దశాబ్దాలుగా వైసీపీకి ఎన్నో సేవలు చేశానని కానీ సరైనటువంటి గుర్తింపు లేకపోవడంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలన మెచ్చి తెదేపాలో జరనని ఓబుల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓబుల్ రెడ్డికి మరియు అతని అనుచరులకు కండువా కప్పి పార్టీలైతే సాదరంగా ఆహ్వానించారు. కష్టపడి పని చేయండి తగిన గుర్తింపుని ఇస్తానని వారికి హామీ ఇచ్చారు.



## సమస్యలను పరిష్కరించాలి



**దువ్వూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతి పత్రాలను వెంటనే ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది పరిష్కరించాలని మండల తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపడీఓ రామకృష్ణలు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఎక్కువగా భూ సమస్యలపైన తహసీల్దార్ కార్యాలయానికి వినతి పత్రాలు అందాయి. రీ సర్వే జరిగిన గ్రామాల్లో తమ పొలాలు తక్కువ విస్తీర్ణం చూపించారని, అలాగే ఆన్లైన్ కనబడటం లేదని ఫిర్యాదు చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంబంధించ వీఆర్వోలకు సూచించారు. అలాగే పారిశుద్ధ్యం, మంచినీరు తదితర వాటిపై ఎంపడీఓకు వినతిపత్రాలు అందాయి. ఈ కార్యక్రమంలో ఏఈ సుబ్రమణ్యం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 80టన్నుల యూరియ రాక

**దువ్వూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**




మండల పరిధిలోని వివిధ రైతు సేవా కేంద్రాలకు, దువ్వూరు, చింతకుంట, కానగూడూరు ప్రైవేటు దుకాణాలకు సుమారు 80టన్నుల యూరియా వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎర్రబల్లె, అన్నపుసాత్ర పల్లె గ్రామాలకు 10టన్నుల చొప్పున యూరియా వచ్చిందని అన్నారు. అలాగే 2, 3 రోజుల్లో గుడిపాడు, చింతకుంట గ్రామాలకు అదనంగా యూరియా కేటాయించినట్లు తెలిపారు. మండలంలో ప్రైవేటు దుకాణాదారులకు 40టన్నుల యూరియా వచ్చిందని అన్నారు. వీటిని అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వం కేటాయించిన నిర్ణీత ధరకే అమ్మవారి ప్రైవేటు దుకాణాదారులకు హెచ్చరించారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మడంతో కాంప్లెక్స్ ఎరువులు కొనాలని ఒత్తిడి చేస్తే అటువంటి వారిపై లైసెన్స్ రద్దు చేస్తాం అన్నారు. మంగళవారం నుంచి యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## మహేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని ఆదరించండి

**పులివెందుల, ఆగస్ట్ 4, ప్రభాత వార్త:**



పులివెందుల జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని ప్రజలందరూ ఆదరించాలని టిడిపి నాయకుల మోస పూరిత ప్రలోభాలకు లొంగవద్దని జడ్పిటిసి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైకాపా అభ్యర్థిని గెలిపించాలని పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం అచ్చువెల్లి గ్రామ పరిధిలోని గంగమ్మ దేవస్థానం నందు పూజలు చేసి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డిలు అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి తో కలిసి అచ్చవెల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఘోరంగా విఫలమయిందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని ఇప్పుడు కూడా మోసపూరితమైన హామీలతో ప్రలోభ పెట్టి పబ్బం కడుపుకునే టందుకు ప్రయత్నిస్తోందని కావున టిడిపి వారి ప్రలోభాలకు లొంగకుండా మృతి చెందిన జడ్పిటిసి మహేష్ రెడ్డి కుటుంబాన్ని ఆదరించాలని వారు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కోరారు. వైకాపా నాయకులు300 పైగా వాహనాల్లో అచ్చువెల్లి గ్రామంకు తరలి వెళ్లి ఎన్నికల ప్రచారం జోరును కొనసాగించా రు.వైసిపి జెడ్పిటీసీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డినీ ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి ఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొననున్నారు.

## పిల్ల కాలువలను పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలి




**ముద్దనూరు.ఆగస్టు 04. ప్రభాతవార్త:**
మండలంలోని వామికొండ ఆయకట్ట కింద పిల్ల కాలువలను పూర్తిచేసి పెనికలపాడు, రాజ గురువాయ పల్లె, వేల్పుచర్ల, నోసం వారి పల్లె, చిలమకూరు, గ్రామాల ప్రధాన చెరువులకు నీరు నింపడం వలన బోర్లలో నీటి శాతం పెరిగి వర్షాభావ పరిస్థితులలో రైతులకు సాగునీరు , త్రాగునీరు పుష్కలంగా లభిస్తుందని సోమవారం నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి మాజీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ కింద పిల్ల కాలువలను సకాలంలో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ముద్దనూరు మండల ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, రైతులు రామ శివారెడ్డి, ఆర్,మహేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### మేఐహెల్ప్యూ ఫౌండేషన్

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
గాంధీ రోడ్డు లోని లైఫ్ హాస్పిటల్ నందు జ్యోతి అనే మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో ఓ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మేఐహెల్ప్యూ ఫౌండేషన్ సభ్యుడు సుమన్ బాబు గ చేత రక్తదానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ,కృపా అగ్ని షారోన్ ట్రస్టు సభ్యులు సుమన్ బాబు,సురేష్ ,నవిన్ పాల్గొన్నారు. రక్త దాత అయినటువంటి సుమన్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా రక్త దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా వారు కోరుతున్నారు. 8297253484, 9182244150.



## భూ కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ఆర్డీవోకు వినతి



**బద్వేలు అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త**
పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో టిడిపికి చెందిన ఓ నాయకుడు భూ ఆక్రమణల కు పాల్పడుతున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి. ఆరోపించారు. ఈ మేరకు ఆయన మండల పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయలు విలువచేసే భూ ఆక్రమణలపై బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ కు వినతి పత్రం అందజేశారు.. చెరువులు, పంట కాలువలు ఆక్రమించి అక్క నాకు గురి అయినట్లు తెలిపారు. ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలంటూ ఆయన డిమాండ్ చేశారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తానని తెలిపారు.

## సంక్షేమ పథకాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



**రామసముద్రం ఆగస్ట్ 4 ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఖిసోమవారం సుపరిపాలనలో తొలి అడుగుఖి పేరుతో కాప్పల్లె గ్రామ పంచాయతీలోని ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించారు.ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. అని కాప్పల్లె గ్రామ పంచాయతీ నల్లచిన్నెపల్లె గ్రామానికి చెందిన టిడిపి నేత లోకనాథ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ఖిసూపర్ 6ఖి హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో సూపర్ 6 పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పించారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని లోకరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయుకులు లోకనాథ్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, మోహన్ రాజు వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాసరాజు వెంకటచలపతి రాజు బాలాజీ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము



**కడప ఆగస్ట్ 4,ప్రభాత వార్త:**
జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము" సందర్భంగా జిల్లా సంయుక్త కలె క్టర్, వై .ఎస్.ఆర్.జిల్లా వారి ఆధ్వర్యం లోడిస్ట్రిక్ట్ టాస్కోర్సు మీటింగ్జరిగినది. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము"సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్, వై .ఎస్.ఆర్.జిల్లా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 01 నుండి 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిగ్రా. మరియు 03 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు"ఆల్బెండజోల్" 400 మిగ్రా. మాత్రలు పాఠశాలలు, కళాశాలలు మరియు అంగన్వాడి కేంద్రములలో మధ్యాహ్న భోజనం తరువాత మింగిస్తారు. పాఠశాలలకు వెళ్ళని పిల్లలు అంగన్ వాడి కేంద్రములలో మింగించడం జరుగుతుంది . ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,(గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం) కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం , వంటి అంశాలపై"ఆరోగ్యవిద్య" ద్వారా అవగాహన కల్పిస్తారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు మరియు అంగన్ వాడి కేంద్రాలలో 1 నుండి 19 సంవతరాలలోపు పిల్లలకు 12.08.2025 తేదీన మరియు 20.08.2025 తేదీన నులి పురుగుల నివారణ మందు మింగిస్తారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్ వాడి కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు, కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యశాఖదికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ICDS, ZP CEO, జాయింట్ డైరెక్టర్ , సోషల్వెల్ఫేర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, మెడికల్ సూపరింటెండెంట్ , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, కడప, DCHS, APVVP, Dr. ఉమా మహేష్ కుమార్, DIO, Dr.S.Ramesh, PO RBSK, Dr.Sashi bushan Reddy, DPMO, NHM, , D.Bharathi, మీడియా ఎక్స్టెన్షన్ ఆఫీసర్, వి. నవీన్ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ RBSK, గి.వెంకట రమణ, DPO RKSK, M.Rammurthy Naik, Social Worker, DEIC, P.Sunil, Evidence Action Team-NDD, పాల్గొన్నారు. అలాగే "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము" ప్రాముఖ్యతకై గోడ పత్రాలు విడుదల చేయడం అయినది.



**ENDOWMENTS DEPARTMENT**
**SRI KODANDA RAMA SWAMY TEMPLE**
**Reddipalli(V), Pendlimarri(M), YSR Kadapa District**
**e-Procurement Tender**
**NIT.NO.P/COE/813/2025-23 Dt:15-07-2025**
E-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
- SPONSER

# పాఠశాలలో మ్యూజిక్ అకాడమీ ఏర్పాటు చేయటం అభినందనీయం

మదనపల్లి క్రైమ్, ఆగస్టు 4 ప్రభాతవార్త

విజయభారతి విద్యాసంస్థల మ్యూజిక్ అకాడమీ ఏర్పాటు చేయటం అభినందనీయమని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. సోమవారం సొసైటీ కాలనీ లోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఏర్పాటు చేసిన మ్యూజిక్ అకాడమీ వింగ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు పాఠశాల కెరస్పాడెంట్ డాక్టర్ ఎన్ సేతు, ప్రిన్సిపాల్ నిశ్చల సేతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయభారతి పాఠశాలలో క్రమ శిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. విజయభారతి పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. సంగీతం వల్ల ఒత్తిడిని అధిగమించి, రిలాక్స్ అవుతామన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే సంగీతంలో తర్ఫీదు ఇవ్వాలన్న ఉన్నత ఆశయంతో మ్యూజిక్ అకాడమీ ని ఏర్పాటు చేయడం స్ఫూర్తి దాయకమన్నారు. డాక్టర్ ఎన్.సేతు విద్యార్థి దశలో సంగీతం లో నిష్ణాతుడు కావడం కారణంగానే ఇంత మంచి అకాడమీ ని స్థాపించారన్నారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న మనోహర్ కు సిఎం సహాయ నిధి నుంచి రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, బండి ఆనంద్, డాక్టర్ అజ్మతుల్లాఖాన్, టిడిపి నాయకులు జేసీబి మధు, వేణు, నవీన్ చౌదరి, రంగస్వామి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం

రామాపురం ఆగస్టు 4 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకము అమలు లో భాగంగా సుమారు 250 మంది రైతులు గోపగుడి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి టిడిపి నాయకులు ముప్పాల వెంకటరామరాజు ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎప్పుడూ లేని విధంగా రైతులకు చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారం ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ విడుదల చేయడం చాలా సంతోషదాయకమని వారు తెలిపారు. ముందు ముందు రైతులకు ఏ విధమైన కష్టం కలుగకుండా భరోసాతో వెనక ఉండి అన్ని విధాలా కూటమి ప్రభుత్వం సాయం చేస్తుందని టిడిపి నాయకుడు ఎం.వి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాసే వాసుదేవుడు ముప్పాల వెంకటరామరాజు. 38వబూత్ యూనిట్ కో కన్వీనర్ లు చంద్రశేఖర్ .మల్లికార్జున . స్కూల్ చైర్మన్ నాగేంద్ర .టిడిపి నాయకులు వెంకటరాజు ఆనంద్ సూర్యకుమార్రాజు. రాజశేఖర్ .జయరామయ్య .సుబ్బమ్మ. ఎల్లమ్మ .తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు భీమాను సద్వినియోగం చేసుకోవాలి

సిద్ధవటం, ఆగస్టు 04 ప్రభాతవార్త :



ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కింద పసుపు మరియు ఉల్లి పంటలకు భీమా కోసం ప్రీమియం చెల్లించుటకు ఆగస్టు 14 2025 వరకు రాష్ట్ర ప్రభుత్వము గడువు ను పొడిగించిందని తెలియచేసారు. పసుపు పంటకు ఎకరాకు 180 రూపాయలు, ఉల్లి పంటకు ఎకరాకు 90 రూపాయలు చెల్లిస్తే పసుపుకు భీమా మొత్తం 225000 (హెక్టారు కు) రూపాయలు మరియు ఉల్లికి భీమా మొత్తం 112500 (హెక్టారు కు) రూపాయలు వర్తిస్తుందని తెలియచేసారు. పసుపు రైతులందరూ మీ సేవ కేంద్రాలలో భీమా కొరకు 14 ఆగస్టు 2025 లోగా దరఖాస్తు చేసుకోవాలని బొగ్గిడివారిపల్లిలో పసుపు పంటను పరిశీలిస్తు ఉద్యాన అధికారి జయ భారత్ రెడ్డి తెలియచేసారు.

## డీసెబుల్స్ పర్సన్స్ తప్పకుండా హాజరు కావాలి

కాశినాయన ఆగస్టు 04 ప్రభాతవార్త :

డీసెబుల్స్ పర్సన్స్ ప్రతిఒక్కరు హాజరు అయ్యేవిధముగా పంచాయతీ కార్యదర్శులు చేయాలి అని ఎంపీడీఓ మైథిలి అన్నారు. 05 వ తేదీన ఉదయం 9 గం.లకు పోరుమామిళ్ల గవర్నమెంట్ హై స్కూల్ (జూనియర్ కాలేజ్) నందు ALIMCO ప్రోగ్రాం కి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ల ద్వారా డిసేబుల్ పర్సన్స్ మరియు సీనియర్ సిటిజన్స్ ని మొబిలైజ్ చేయవలసిందిగా గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు తెలియజేయమన్నారు కావున ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి ఈ విషయాన్ని గమనించి మీ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ల ద్వారా ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ఈ ప్రోగ్రాంకు హాజరు అయ్యేవిధంగా చూడవలెనన్నారు.

## వార్డు సచివాలయం సందర్శించిన ట్రాస్క్ ఫోర్స్

కాశినాయన ఆగస్టు 04 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పట్టణ ఆరోగ్య కేంద్రం కొట్టవీధి పరిధిలోని వల్లవారి వార్డు సచివాలయం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ ఏ.రమేష్ రెడ్డి మాట్లాడుతూ రికార్డ్స్ రిపోర్ట్స్ ఆధారంగా గర్భిణీలు బాలింతలు కౌమారదశ బాలికల రక్త హీనత డేటా తీసుకొని సంబంధిత వారి వద్దకు వెళ్లి వారికి హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించి డేటా చెక్ చేయడమైనది, రికార్డులు రిపోర్టులు ఆన్లైన్లో హెచ్ఎంఎస్, ఆర్సిహెచ్ రిపోర్ట్స్ వివరాలను చెక్ చేయడము జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ నారాయణ హెచ్ఎంఎస్ డేటా పర్యవేక్షకులు రాజశేఖర్ డిస్ట్రిక్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ శాంతికల పాల్గొని రిపోర్ట్స్ అండ్ రికార్డ్స్ అంతర్జాల నమోదును పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మల్లేష్ డాక్టర్ జై వినయ్ కుమార్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ సౌమ్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంకయ్య మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రమతి హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ మరియు ఏఎన్యూ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌక దుకాణపు డీలర్‌నే కొనసాగించాలి

మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న కార్డుదారులు

రేషన్‌కార్డుదారులందరికి సకాలంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ అందుబాటులో ఉంటున్న 1వవార్డు అనపగుట్ట చౌక దుకాణ డీలర్‌నే కొనసాగించాలని ఆ ప్రాంత రేషన్‌కార్డుదారులు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు విన్నవించారు. సోమవారం ఆనపగుట్టకు చెందిన సుమారు 300మంది రేషన్‌కార్డుదారులు ఎమ్మెల్యే నివాసం వద్దకు వచ్చి చౌకదుకాణం విషయంపై విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసే చౌకదుకాణపు డీలర్ నందినినే కొనసాగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వయోవృద్ధులకు సంబంధించి కార్డుదారులకు కూడా ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేస్తూ డీలర్ ఆ ప్రాంత వాసుల మన్ననలను పొందుతోందన్నారు. డీలర్ నందినినే కొనసాగించాలని డిటికి ఎమ్మెల్యే ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, మల్లికార్జుననాయుడు, డ్యాన్స్ రెడ్డప్ప, వార్డు ప్రజలు, కార్డుదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఖాళీలు

తొండూరు ఆగస్టు 4 ప్రభాతవార్త:

తొండూరు మండల పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025 2026 సంవత్సరానికి ఐదవ తరగతిలో 15సీట్లు ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి ఒక ప్రకటన ద్వారా తెలియచేసారు. విద్యార్తినిల ప్రవేశము కొరకు దరఖాస్తులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది. విద్యార్తినిలను చేర్పించవలసిన తల్లి తండ్రుల, మరియు విద్యార్థిని యొక్క ఆధార్ కార్డుల జిరాక్స్.టీ.సిలు తీసుకుని తొండూరులోని గురుకుల పాఠశాల కురావాలని వారు తెలియజేశారు.

## తల్లి పాలు శిశు ఆరోగ్యానికి అమృతం లాంటివి

సుండుపల్లె, ఆగస్టు 04, ప్రభాతవార్త:



సోమవారం రాయవరం పీహెచ్‌సి పరిధి లోని చేరుకువండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోచ్చావాలలో భాగంగా తల్లి పాల పై గర్భవతులు, బాలింతలు మరియు 5 సంవత్సరం లోపు పిల్లల తల్లులకు డాక్టర్ శేఖర్‌రెడ్డి అవగాహనా కల్పించడం. డాక్టర్ మాట్లాడుతూ తల్లి పాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడుతుంది. తల్లి పాల వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి వస్తుంది. తల్లి బిడ్డల అను బంధం పెరుగుతుంది. తల్లి పాలు తాగే పిల్లల తల్లులకు రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం. తక్కువ. కాన్పు అయినా గంట లోపు బిడ్డకు తల్లి పాలు పట్టవలెను. బిడ్డకు 6 నెలల వరకు బిడ్డకు తల్లి పాలు అవసరం అని తెలియజేశారు. ఈ ప్రోగ్రాము నందు ఎంపీ హెచ్ఇఒ వీర నారాయణ సిహెచ్ఓ సాల్మోహన్, ఏఎన్ఎం అమరావతి. ఆశాకార్యకర్త నాగారత్న, అంగన్వాడీ రవణమ్మ పాల్గొన్నారు.

## విశిష్ట గౌరవం అందుకున్న చిన్న వెంకటసుబ్బయ్య

### అన్నమాచార్య అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు విశిష్ట గౌరవం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేటకు చెందిన ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. చిన్న వెంకట సుబ్బయ్య 2024-2025 విద్యా సంవత్సరంలో తొమ్మిది జర్నల్ పరిశోధనా పత్రాలను ఒకే విద్యా సంవత్సరంలో ప్రచురించినందుకు గుర్తింపుగా విఐటిఏపీ విశ్వవిద్యాలయం, అమరావతి వారు ఆయనకు సర్టిఫికెట్ ఆఫ్ అప్రిషియేషన్ మరియు ప్రోత్సాహకంగా రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి, జి. చిన్న వెంకట సుబ్బయ్యాని అభినందించారు. ఆయన కృషి విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకొచ్చిందని ప్రశంసించారు. పరిశోధనాభివృద్ధి విభాగ డీన్ డా. ఎన్. శివ రామి రెడ్డి ఈ సందర్భంగా హార్దిక అభినందనలు తెలియజేశారు. అలాగే, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డా. ఎల్. ఒబులపతి కూడా ఈ అరుదైన ఘనత సాధనపై సుబ్బయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహితునికి స్నేహితుల తమ వంతు భరోసా

యర్రగుంట్ల ఆగస్టు 4 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని బాలరు ఉన్నత పాఠశాలలో 1988 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు కలవగా తనతో కలిసి చదివిన తమ మిత్రుడు అనారోగ్యం పాలై దయనీయ పరిస్థితిలో ఉన్నారని తెలిసి వారికి మేమున్నామంటూ తమ వంతు సాయం చేశారు. వలసపల్లెకు చెందిన వెంకటరమణ కు తన రెండు మూత్రపిండాలు సరిగా పనిచేయక పోవడం వలన అనారోగ్య పాలు అయ్యారని తెలుసుకున్న స్నేహితులు 63 వేల రూపాయల నగదు మూడు నెలలకు సరిపడు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల ఉపేంద్ర రెడ్డి , సానేపల్లి మధుసూదన్ రెడ్డి, గరిసపాటి మల్లేష్, రామేశ్వరం రవికుమార్, మహబూబ్ పీరా, చంద్రగిరి శ్రీనివాసులు, చంద్రమోహన్ రెడ్డి, వెంకటరమణ కు మేమున్నామని ధైర్యం చెప్పారు.

## కళాశాలల గుర్తింపును రద్దు చేయ్యాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 4 ప్రభాతవార్త :

అధిక ఫీజులు వసూలు చేస్తున్నా జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చెయ్యాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఒరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఖాజీపేట మండల పరిధిలో రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, కడప నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న జూనియర్ కళాశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ నిబంధనలు, ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను ధిక్కరిస్తూ ఐఐటీ నీట్,కోచింగ్ లు ఇస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి, అధిక ఫీజులు రా పడుతున్నారన్నారు. పలుమార్లు ఇంటర్మీడియట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన జూనియర్ కళాశాలలపై ఎటువంటి చర్యలు లేవని,కావున తక్షణమే జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించి గుర్తింపు రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు వెంకట గోపి, శశాంక్, రిజ్వాన్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నుండి జాగ్రత్త వహించండి

యర్రగుంట్ల ఆగస్టు 4 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులనుండి పిల్లలను రక్షించుకోవడానికి తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని సోమవారం డాక్టర్లు సాయి చరిత రెడ్డి గణేష్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ నీటి కుంటల వద్ద నీరు నిలువ ఉంచడం వల్ల దోమలు ఎక్కువ ఉండడం వాటి వల్ల ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని ఆశ వర్కర్లకు తెలిపిన లిక్విడ్ పదార్థాలను కుంటలల్లో వేయటం వల్ల కుంటలోని దోమలు నశిస్తాయి అన్నారు. అంతేకాకుండా వీలైనంతవరకు ఇంటి నుంచి తెచ్చుకున్న తినుబండారాలు మాత్రమే మంచిదని, పిల్లలు బయట ఎక్కువగా గోబీ పానీ పూరి వంటి పదార్థాలను ఇష్టపడుతున్నారని వాటి వల్ల కూడా పిల్లలకు ఆకలి వేయకపోవడం చాలా జరుగుతున్నాయని, అందువల్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండడంతో పిల్లల ఆహార దృష్ట్యా సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ ఎడ్యుకేటర్ నాగముణి రెడ్డి ప్రతి రోజు పాఠశాలను సందర్శించి పిల్లల ఆహార పోషకాల( చిక్కీలు గుడ్లు ) గురించి తెలియజేస్తూ ఉన్నారన్నారు. అధిక ధరలో ఉన్నటువంటి పండ్లు కాకపోయినా అందుబాటు ధరలో గల ఆకుకూరలు తినడం వల్ల రక్తం వృద్ధి అవుతుందన్నారు. దండుపల్లి కదిరి వారి పల్లి కరచుకుంటపల్లి చిన్న దండ్లూరు గ్రామాలలో నీటి కుంటలు అధికంగా ఉన్నాయని, నీటి నిల్వ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి అధికమవుతుందని, వర్షాలు మొదలవగానే దోమల దాడి అధికమవుతుందన్నారు. అందువల్ల నీటి కుంటలో నీరు నిలువ సమయంలో జింకు లిక్విడ్ ను వేయటం వల్ల దోమలను నాశనం చేయొచ్చు అన్నారు. జ్వరాలు ఎక్కువ అవ్వకుండా చూసుకోవచ్చు అన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన ర్యాలీ

యర్రగుంట్ల ఆగస్టు 4 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిలమకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు డాక్టర్స్ సాయి చరిత రెడ్డి, గణేష్ కుమార్ రెడ్డిలు సోమవారం అవగాహన సమావేశం మరియూ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన గంటలోపే తల్లిపాలు బిడ్డకు తాపించాలని, తల్లిపాలు అమృతమని, పోషకాలు కలిగి వ్యాధినిరోధక శక్తి కలిగి వుంటాయని, పుట్టిన ఆరు నెలల వరుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరాలావరకు తాపించడం వలన మరల గర్భం రాదని,తల్లిపాలు త్వరగా జీర్ణం అవుతాయని,తల్లి బిడ్డ అనుబంధం పెరుగుతుందని, రొమ్ము కాన్సర్ రాకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ ర్యాలీ తల్లిపాలన స్థాపించాలంటూ నినాదాలు చేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ మునిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ స్టాఫ్,ఆరోగ్య కార్య కర్తలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త పన్ను వసూలు చేయడం దారుణం

కడప కార్పొరేషన్, ఆగస్టు 04ప్రభాతవార్త:



కడప నగరంలో చెత్త పనులు వసూలు చేసి తమ జేబులు నింపుకున్నారని వైయస్ఆర్టియుసి జిల్లా అధ్యక్షులు మల్లూరు జాషువా, కడప నగర అధ్యక్షుడు నాగరాజులు ఆరోపించారు. సుమారు రూ. 8 కోట్ల చెత్త పన్ను స్కామ్ లో 30 మంది కార్పొరేషన్ ఉద్యోగుల పాత్ర ఉందని ఆరోపించారు. విచారించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం కడప కార్పొరేషన్ ఎదుట వైయస్ఆర్టియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్పొరేటర్లు పాకా సురేష్, శంషీర్, వైసిపి నాయకులు సమ్మెట బసవరాజు, అక్బర్, గౌస్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేసినప్పటికీ కడప కార్పొరేషన్‌లో మాత్రం వసూలు చేయడం దారుణం అన్నారు. సుమారు రూ.8 కోట్లు రికార్డులలో చూపించలేదన్నారు. చెత్త స్కామ్ లో నిజాలు నెగ్గు తేల్చి ఆ సొమ్ములను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎఎం. కిరణ్, సుబ్బరాయుడు, రామకృష్ణారెడ్డి, శివ కోటిరెడ్డి, త్యాగరాజు, శ్రీరంజన్ రెడ్డి, మల్లికార్జున, దేవి రెడ్డి ఆదిత్య, సిహెచ్ వినోద్ కుమార్, సంపత్ కుమార్, ఈ. రామచంద్రయ్య, చిట్టిబాబు అజ్మతుల్లా, తెలుగు పూలు వెంకటసుబ్బమ్మ, మరియులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్సిటీలో తరగతుల ప్రారంభం

కురబలకోట ఆగస్టు 4 ప్రభాతవార్త

మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ఈనెల 18, అనగా సోమవారం నుండి ప్రారంభమవుతాయని యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ప్రకటించడానికి సంతోషంగా ఉంది. కొత్తగా చేరిన విద్యార్థులందరూ పేర్కొన్న తేదీన క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. కొత్త బ్యాచ్‌ను స్వాగతించడానికి మరియు విద్యా విధానాలు, క్యాంపస్ జీవితం మరియు సంస్థాగత విలువలతో వారికి పరిచయం చేయడానికి ఒక ఓరియంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుంది అని, ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు కూడా పాల్గొనవచ్చు అని ఆయన అన్నారు. మిట్స్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతుంది అని, మరియు వారి విద్యా నైపుణ్యం మరియు సమగ్ర అభివృద్ధి ప్రయాణంలో వారికి మార్గనిర్దేశం చేయడానికి ఎదురుచూస్తోంది అని ఆయన అన్నారు.

## గాయపడ్డ వెస్ట్ బెంగాల్ యువకుడు మృతి

మదనపల్లి క్రైమ్, ఆగస్టు 4 ప్రభాతవార్త



విద్యుత్ షాక్ తో తీవ్రంగా గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న బెంగాల్ యువకుడు సోమవారం మృతి చెందాడు. నిమ్మనపల్లె పోలీసుల కథనం మేరకు.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన సునేరా మెహరాన్(25), మరో యువకుడు కలిసి బుధవారం నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లె నుంచి బాలేవాండ్లపల్లె వరకు విద్యత్ ఫోలుపై విద్యుత్ తీగలు లాగుతుండగా ఒక్కసారిగా కరెంటు సరఫరా రావడంతో సునేరా మెహరాన్ కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి పనివాడు అతన్ని 108 లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శిలాఫలకం ప్రోటోకాల్‌పై ఫిర్యాదు

తంబళ్లపల్లె ఆగస్టు 4 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు చిన్నమాసి రెడ్డిగారిపల్లిలో దేవాదాయ శాఖ కు చెందిన ఆవుదేవర, వీరభద్ర స్వామి. దేవస్థానం శిలాఫలకం లో ప్రోటోకాల్ పాటించలేదని తంబళ్లపల్లె పోలీసులకు తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం టిడిపి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర మాట్లాడుతూ ఆవు దేవర, వీరభద్ర స్వామి ఆలయం దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధులతో నిర్మించారని గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం కార్యక్రమాలు కన్నెమడుగు దయాధులు దేవరింటి వారు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేసిన శిలాఫలకం వేయడానికి స్థానికులు సహకరించలేదని పోలీసులు జోక్యం చేసుకొని చట్ట ప్రకారం ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకం ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వెంట మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు



అమ్మవారిని దర్శించుకొంటున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం, పొన్నేటిపాలెం గ్రామ పంచాయితీ పనస మాకుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీనారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పూజా కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈపూజా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చార్టెడ్ అకౌంటెంట్, రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు జన్నే శేషాచలపతినాయుడు, ఆయన సతీమణి రాష్ట్ర పాల ఏకరి కార్పోరేషన్ మాజీ సభ్యురాలు కిరణ్మయిఅను ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. వీరి ఆహ్వానం మేరకు తన ఇంటి నుండి బంధువులతో కలసి పూజా సామాగ్రితో ఆలయం వద్దకు చేరుకొన్నారు. ఆలయ నిర్వాహకులు రాజు, పతి, రమణల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పూలమాలవేసి,కండువాలు కప్పి ఆలయంలోకి తీసుకెళ్ళారు. ఆలయ ప్రధాన అర్చకులు ఈ దంపతులకు గంగమ్మను దర్శింప చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్థులు ఎంతో వైభవంగా ఆలయాన్ని నిర్మించి రెండు రోజులు పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్లికార్జున, వైసిపి సీనియర్ నాయకులు జన్నే సుబ్బానాయుడు, కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు, రాజశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా గుడి పునఃప్రతిష్ట

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

నిమ్మనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం తవళం అటవీప్రాంతంలో వెలసిన యోగనేలమల్లేశ్వర స్వామి ఆలయంలో గత మూడురోజులుగా నేల మల్లేశ్వరస్వామి గుడి పునఃప్రారంభం నిర్వహిస్తున్ననట్లు తాత్కాళిక చైర్మెన్ మేసా రామక్రిష్ణా తెలిపారు. ఈ గుడి పునఃప్రారంభానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సోమవారం ముందుగా మహాగణపతి పూజ, శిఖర కలిశస్థాపన, ధ్వజస్థంభ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాజన్న, ఈఓ మంజుల, ఆలయ ధర్మకర్త సిఎన్.రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొనగా మదనపల్లె నివాసి గుత్తాహరిక్రిష్ణ భారీ సంఖ్యలో అన్నదానం చేశారు. స్థానిక ఎస్ఐ తిప్పేస్వామి భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘనలు జరగకుండా చూశారు.

## సుబ్బరాయుడు మృతి బాధాకరం

ఓబులవారిపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట క్రాస్ లో నివాసం ఉంటున్న సామేపల్లి సుబ్బరాయుడు 55 సంవత్సరాలు అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి మొక్క వరలక్ష్మి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి సుబ్బరాయుడు మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుబ్బరాయుడు మృతి. బాధాకరమని మంచికి మానవత్వానికి పేరు నిస్వార్థపరుడని ఆమె అన్నారు అంతే కాకుండా వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఓబులవారిపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త



వాహనం డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పు అని, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ అన్నారు సోమవారం ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాన రహదారి కొర్లకుంట క్రాసులు వాహనాలు తనిఖీ చేశారు వాహనాలు నడిపేవారు వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలని అలాగే ట్రాఫిక్ నియమ నిబంధన పాటిస్తూ విశాఖ వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా లారీ డ్రైవర్లు ట్రక్కు డ్రైవర్లు బస్సు డ్రైవర్లు సేవించి వాహనాలు నడిపితే. వారికి లైసెన్స్ లో రద్దుచేసి కేసులు నమోదు చేయమని రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ అధికారులు కొత్త చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విచారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త :



ప్రభుత్వ వైద్యశాలలో గత శనివారం ఉదయం పారిశుధ్య కార్మికురాలు వైద్యం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ తెలిపారు. ఈ విషయంపై పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా విచారణ జరిపి సంబంధిత వైద్య సిబ్బందిపై చర్యలకు సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఎన్.ఎస్.యూ.ఐ తరపున పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు జరుగుతున్న ఘటనలను వైద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా వారు స్పందించని పక్షంలో హాస్పిటల్ ఆవరణంలో ధర్నా చేసిన సంఘటనలు కూడా గుర్తు చేశారు. ఇన్ని జరిగినా హాస్పిటల్స్ సిబ్బందిలో ఎటువంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఏదైనా ఎమర్జెన్సీ కేసు వచ్చిన ఆ యొక్క వైద్యులకి సిబ్బంది సమాచారం అందిస్తే అప్పటికప్పుడు హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేస్తారే గాని అందుబాటులో ఉండరని ఒక ప్రధాన ఆరోపణ అయితే పీలేరు ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్నటువంటి డాక్టర్లపై ఉంది. దీనిపై తగు విచారణ జరిపి అటువంటి డాక్టర్లు మరియు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ విషయాలన్నిటిపై జిల్లా వైద్యాధికారి తక్షణం స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు.

## బీమా నమోదు ఆగస్టు 14 వరకు గడువు,

మైదుకూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:

మండల రైతన్నలందరికీ తెలియజేయడమేమనగా ఖరీఫ్ పంటల బీమా నమోదు చేసుకొనుటకు ఆగస్టు 14వ తేదీ వరకు గడువు పొడిగించడమైనది రైతులందరూ సాగుచేసిన పంటలు పసుపు,ఉల్లి,కంది, వరి, మినుము, జొన్న, మొదలగు పంటలకు బీమా చేసుకునే అవకాశము ఉంది. రైతన్నలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని. మండల వ్యవసాయ అధికారి తెలిపారు.మీ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రం లో సంప్రదించి పంట వేసినట్టు పంట ధ్రువీకరణ పత్రం పొంది మీ దగ్గరలో ఉన్న మీసేవ లో పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డు,బ్యాంకు పుస్తకంతో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి, కోరారు.

## ఎస్టి గురుకుల సౌకర్యాలపై జేసీఆర్ ఆదరణ

తంబళ్లపల్లె ఆగస్టు 4 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె గిరిజన గురుకుల విద్యాలయం అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుండేది. గతంలో పాలకుల నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమై ఈ మధ్య ఉన్నతాధికారులతోపాటు తాసిల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, కార్యదర్శి శ్రీనివాసరావులు గురుకుల సమస్యలను తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి గిరిజన విద్యార్థుల సౌకర్యాల కల్పనలో తీవ్రంగా స్పందించారు. వెంటనే గురుకుల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించగా గురుకులంలోని మినిరల్ వాటర్ ప్లాంట్,బాత్ రూం లు, కుళాయిల మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు విద్యతోబాటు నాణ్యమైన భోజనం ఇతర సౌకర్యాలు చకచకా జరిగిపోయాయి. ఈ కార్యక్రమాల నిర్వహణకు స్కూల్ కమిటీ చైర్మన్ మనిగే రాజన్న, హెడ్మాస్టర్‌తో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, నాగరాజు, పిల్లల తల్లిదండ్రులు సహకరించారు.

## సబ్‌స్టేషన్ ఆపరేటర్ సురేష్ పైన దాడి

మైదుకూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:

మైదుకూరు డివిజన్ వనిపెంట సెక్షన్ లోని ఆదిరెడ్డి పల్లె సబ్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ సురేష్ పైన 3.8.2025వ తేదీ తెల్లవారుజామున 3.30 నిమిషాలకు టీ కొత్తపల్లి నాగేశ్వరరావు అనే వ్యక్తి ఎందుకు కరెంటు ఇవ్వలేదు మోటర్లు బిల్లు అడగడానికి ముందుంటారు. అని నోటికి వచ్చినట్టు తిడుతూ సురేష్ పైన కట్టెతో తీవ్రంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బంధువులు 108 వాహనం ద్వారా పొద్దుటూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులు

పెండ్లిమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలో తెలుగు బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కె.ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగులో పీజీ విద్యార్హత కలిగి, అనుభవం, ఆసక్తి ఉన్న అభ్యర్థులు అవసరమైన సర్టిఫికెట్లతో తమ దరఖాస్తును ఈనెల 10వ తేదీ లోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈనెల 11న ఉదయం 10 గంటలకు నిపుణుల కమిటీ ఎంపిక నిమిత్తం కళాశాలకు హాజరు కావాల్సిందిగా సూచించారు.

# రైతు, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లరి కిషోర్ కుమార్ రెడ్డి



సింగల్ విండో చైర్మన్ డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడని ఉందని ఈ మేరకు సహకార సంఘాలకు నియామకాలు జరుగుతున్నాయని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పీలేరు, కలికిరి, కలకడ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు ప్రమాన స్వీకారోత్స వాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా రైతుల కోసం చేసింది శూన్యమన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం రూ.2 వేలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. సహకార సంఘాల ద్వారా రైతులకు కావాల్సి న రుణాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. అధికారం బలంలో అంగళ్లు, పుంగునూరు కేసుల్లో 150 మంది తెదేపా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, అదే ఇప్పుడు లిక్కర్ కుంభకోనంలో ఎంపీ మిథున్ రెడ్డి, అధికారులు జైలుకు వెళ్లారని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో 4 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణాలు చేపట్టామన్న ఎమ్మెల్యే ఐదేళ్ల పాలనతో వైకాపా ఆ ఊసే ఎత్తలేదని ఆయన ధ్వజమెత్తారు.

### ప్రమాణ స్వీకారం చేసిందే వీరే

పీలేరు సింగిల్ విండో చైర్మన్గా యల్లెల రెడ్డెప్పరెడ్డి, డైరెక్టర్లుగా గూడరేవుపల్లెకు చెందిన పుల్లయ్య, పీలేరుకు చెందిన అమానుల్లా, కలికిరి సింగిల్ విండో చైర్మన్ నల్లారి చంద్రకుమార్రెడ్డి, సుబ్బయ్య, అల్లాబక్సు, కలకడ సింగిల్ విండో చైర్మన్ గా మద్దిపట్లు వెంకట్రమణనాయుడు, డైరెక్టర్లుగా గిరిజమ్మ, వెంకట్రమణ ప్రమాణ స్వీకారం చేశారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సింగిల్ విండో నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారమహోత్సవం



**కలికిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలో సోమవారం కలికిరి సింగిల్ విండో నూతన ఛైర్మన్ నల్లారి చంద్రకుమార్రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్కుమార్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో నూతన ఛైర్మన్ నల్లారి చంద్రకుమార్రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం సింగిల్ విండో ఛైర్మన్గా నల్లారి చంద్రకుమార్రెడ్డి ప్రమాదణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లు అల్లాబక్సు, సుబ్బయ్యలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన ఛైర్మన్ నల్లారి చంద్రకుమార్రెడ్డిని అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఛైర్మన్గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే నల్లారి కిశోర్కుమార్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో సహకర బ్యాంకును మరింత అభివృద్ధి పరిచి రైతుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## వారంట్ పై అరెస్టు చేస్తే ప్రత్యేకంగా కారణాలు తెలుపవలసిన అవసరం లేదు

(సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఆగష్టు 04 ప్రభాతవార్త :**

ఒక వ్యక్తిని వారెంటు ప్రకారం అరెస్టు చేసినపుడు రాజ్యాంగంలోని ఆర్టికల్-22(1) క్రింద అరెస్టుకు గల కారణాలను ప్రత్యేకంగా తెలియజేయాల్సి న అవసరం లేదని సుప్రీం కోర్టు అభిప్రాయపడుతూ "ఒక వ్యక్తిని అరెస్టు వారెంటు పై అరెస్టు చేస్తే అరెస్టుకు గల కారణాలను వారంటులోనే తెలియజేస్తారు. వారంటును అతనికి చదివి విన్పించినట్లయితే అరెస్టుకు గల కారణాలను ఆ వ్యక్తికి తెలియజేయడమే అవుతుంది" అని సుప్రీం కోర్టు తెలిపింది. అయితే అరెస్టు వారంటు జారీ చేసినపుడు అరెస్టుకు గల కారణాలను న్యాయపరంగా వివరించడం అవసరమేనని కోర్టు స్పష్టం చేసింది. ఎందుకంటే అందులో మోపబడిన నేరం అరెస్టుకు కారణము అనగా విచారణ నుండి తప్పించుకోవడం, సాక్షులకు బెదిరింపు మొదలగు నిందితుడి వివరాలు ఉంటాయి, అందు వల్ల వారంటును చదివి వినిపించడం అనేది అరెస్టు చేసిన వ్యక్తికి కారణాలను తెలియజేయాల్సి న రాజ్యాంగ బాధ్యతను నెరవేరుస్తుంది కాబట్టి ప్రత్యేకంగా "ఆధార" పత్రం ఇవ్వవలసిన అవసరం లేదని కోర్టు వక్కానించింది. అప్పీలుదారు తన కుమారుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అప్పీలు చేస్తూ దాఖలు చేసిన అప్పీలును న్యాయమూర్తులు జె.బి.పార్థివాలా, ఆర్.మహాదేవన్లతో కూడిన ధర్మాసనం విచారించింది. ట్రయల్ కోర్టు, హై కోర్టు తిరస్కరించిన తరువాత అప్పీలుదారు రాజ్యాంగంలోని ఆర్టికల్-22(1) నిబంధనను పాటించనందున అరెస్టు చట్ట విరుద్ధం అంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించగా విహాన్ కుమార్ ఎదిరి స్టేట్ ఆఫ్ హర్యాణ కేసును ఈ సందర్భంగా ధర్మాసనం ఉటంకిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్-22(1) క్రింద అరెస్టుకు ఆధారాలను అందించాల్సి న అవసరం వారెంట్ లేని అరెస్టు జరిగినపుడు మాత్రమే తలెత్తుతుందని, వారెంటుపై అరెస్టు జరిగినపుడు కాదని పేర్కొనింది. వారెంటు లేకుండా అరెస్టు చేస్తే ఎందుకు అరెస్టు చేశారో ఆ వ్యక్తికి చెప్పాలి, అతను ఒక నిర్దిష్ట నేరం చేశాడని ఆ నేరానికి కారణమయ్యే చర్యల గురించి, ఏ చర్యల కారణంగా విచారణను ఎదుర్కోవాలో కూడా ఖచ్చితంగా అతనికి తెలియజేయాలి. అలాంటి చర్యలకు వర్తించే చట్టం గురించి మాత్రమే తెలియజేయడం సరిపోదు అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. విహాన్ కుమార్ కేసులో జస్టిస్ అభయ్ ఎస్.ఓకా ద్వారా కోర్టు ఇలా పేర్కొనింది. ఒక వ్యక్తిని వారెంటు లేకుండా అరెస్టు చేసినపుడు అందుకు గల కారణాలను అరెస్టు చేసిన తరువాత వీలైనంత త్వరగా అతనికి తెలియజేయకపోతే అది ఆర్టికల్-21 క్రింద హామీ ఇవ్వబడిన అతని ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లే అవుతుంది, ఆ అరెస్టు చట్ట విరుద్ధం కూడా అవుతుంది. అరెస్టుకు గల కారణాలను తెలియజేయాలనే నిబంధన పాటించడంలో విఫలమైతే ఆ అరెస్టు చెల్లదు. అరెస్టు చెల్లదని నిర్ధారించబడిన తరువాత అరెస్టు చేయబడిన వ్యక్తి ఏ ఒక్క క్షణం కూడా కస్టడీలో ఉండకూడదు. విహాన్ కుమార్ కేసు సందర్భంగా కోర్టు ఈ క్రింది చట్ట సూత్రాలను నిర్దేశించింది. 1) అరెస్టుకు గల కారణాలను అరెస్టు చేసిన వ్యక్తికి తెలియజేయడం అనేది ఒక లాంఛనం కాదు, తప్పనిసరి రాజ్యాంగ షరత్తు, 2) ఒక వ్యక్తిని అరెస్టు చేసిన తరువాత ఆర్టికల్-21 క్రింద అతని స్వేచ్ఛా హక్కు రద్దవుతుంది. అటువంటి ముఖ్యమైన ప్రాథమిక హక్కును తొలగించినపుడు అతను ఏ కారణాలపై అరెస్టు చేయబడ్డాడో సంబంధిత వ్యక్తి అర్థం చేసుకోవాలి, 3) ఆర్టికల్-22(1) నిజమైన లక్ష్యాన్ని నెరవేర్చడానికి అరెస్టుకు గల కారణాలను తెలియజేసే విధానం అర్థవంతంగా ఉండాలి, 4) అరెస్ట్ అయిన తరువాత కారణాలను తెలియజేయకపోతే ఆర్టికల్-22(1) క్రింద హామీ ఇవ్వబడిన అరెస్టు చేయబడిన వ్యక్తి యొక్క ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లే అవుతుంది, 5) అరెస్టు తరువాత సదరు కారణాలను తెలియజేయాలనే నిబంధన విఫలమైతే అరెస్టు దుర్వినియోగం అవుతుంది, అరెస్టు చట్ట విరుద్ధమని నిర్ధారించబడిన తరువాత అరెస్టు చేయబడిన వ్యక్తి కస్టడీలో ఒక్క క్షణం కూడా ఉండరాదు, 6) పోలీసులు అరెస్టుకు గల కారణాలను డైరీ ఆధారంగా మాత్రమే నిరూపించాలనుకుంటే డైరీ ఎంట్రీలో లేదా మరేదైనా పత్రంలో చేర్చడం తప్పనిసరి, అరెస్టుకు గల కారణాలు తెలియజేసే ముందు గానే ఇది జరగాలి, 7) అరెస్టుకు గల కారణాలను తెలియజేయబడలేదని అరెస్టు చేయబడిన వ్యక్తి కోర్టు ముందు వాదించినపుడు ఆర్టికల్-22(1) ను అమలు చేసినట్లు నిరూపించే బాధ్యత పోలీసు అధికారులపై ఉంటుంది, 8) అరెస్టు గల కారణాలను అరెస్టు చేసిన వ్యక్తికి మాత్రమేగాక అతని కుటుంబ సభ్యులు మరియు బంధువులకు కూడా విధిగా తెలియపరచాలి, తద్వారా ఆర్టికల్-22(1) యొక్క ఆదేశాన్ని అర్థవంతంగా ప్రభావవంతంగా అమలు చేయడానికి వీలైనంత త్వరగా అరెస్టు చేసిన వ్యక్తిని విడుదల చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి, లేకుంటే అటువంటి అరెస్టు చట్ట విరుద్ధంగా పరిగణింపబడుతుందని తే.23-5-2025 దీన సుప్రీం కోర్టు ఈ తీర్పును వెలువరించింది. (కసిరెడ్డి ఉపేంద్ర రెడ్డి అండ్ అదర్స్ ఎదిరి స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, క్రిమినల్ అప్పీల్ నెం. 2808/2025 అండ్ ఎస్ఎల్పి (క్రిమినల్) నెం.7746/2025)

## అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు

ఎమ్మెల్యే షాజహాన్బాషా



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్బాషా తెలిపారు. సోమవారం మున్సిపాలిటి, రూరల్ మండల పరిధిలోని కొత్తగా మంజూరైన వితంతు పించన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలు పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన వారందరికి పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తల్లికివందనం, ఉచిత సిలిండర్లు, పెన్షన్ల పెంపు, రైతులకు అన్నదాత సుఖీభవ పథకంతో వారి ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఈనెలలోనే మహిళలకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తొలుత ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు ప్రజాసమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తులసీరామక్రిష్ణ, నాయకులు ఆర్కె.రామక్రిష్ణ, జేసిబి వేణు, జేసిబి మధు, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డప్ప, మల్లికార్జుననాయుడు, మధుబాబు, మల్లికార్జున, నవీన్చౌదరి, రాగినేని రఘుపతినాయుడు, సర్పంచ్ ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ మనోహర్, పులి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని వైయస్ కుటుంబం

**పులివెందుల, ఆగస్ట్ 4, ప్రభాత వార్త:**



పులివెందుల తాలూకాను వైయస్ కుటుంబ సభ్యులు తమ సొంత ఇల్లుగా చూసుకున్నారని రాష్ట్రంలో రాజకీయ సాంప్రదాయాలకు తెలుగుదేశం పార్టీ తిలోదకాలు ఇచ్చిందని చిన్న ఎలక్షన్ రాష్ట్ర ఎలక్షన్గా టిడిపి మార్చిందని మాజీ శాసన మండల సభ్యులు రాచమల్లు ప్రసాద్ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన లేకుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక మాటలు వినిపిస్తున్నాయని ఫలితం కోసం అందరూ ఎదురు చూస్తున్నారని 1978 లో రాజకీయ ప్రవేశం చేసినప్పటి నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం ఇప్పటివరకు ఓడినది లేదని ఈ గుర్తుపై పోటీ చేసిన విజయం వారి వెంటే ఉందని అందుకు కారణం పులివెందుల ప్రజలు నాయకులు కార్యకర్తలు అని రెండవది వైయస్సార్ మంచితనం జగన్మోహన్ రెడ్డి మంచి పాలనా అని అన్నారు. రాజకీయ సంప్రదాయాలకు టిడిపి తిలోదకాలు ఇచ్చిందని మృతి చెందిన కుటుంబ సభ్యులకు సీటు కేటాయిస్తే ఏ పార్టీ కూడా పోటీలో ఉండదని కానీ నేడు మహేశ్వర్ రెడ్డి మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు షీటు ఇస్తే టిడిపి పోటీలో నిలబడిందన్నారు. ఏమాత్రం బలం లేని చోట పోటీలకి నిలవడం కేవలం ధనాన్ని పోలీసులను నమ్మే అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం అన్నదాత కింద ఏడాదికి 20వేలు ఇస్తామని చెప్పి మోసం చేస్తుందని కేంద్రం ఇచ్చే 6000 తో కలిపి మొత్తం 14 ఇస్తోందని అది కూడా ఇప్పటికే ఒక ఏడాదికి సంబంధించి ఎగనామం పెట్టిందన్నారు. టిడిపి కేవలం ప్రలోభాలకు లోను చేసి అధికారం వచ్చిన తర్వాత మొండి చేయి చూపించే వాటమని కావున తెదేపాకు ఓటు వేయకుండా పులివెందుల ప్రజలంతా జడ్పిటిసి ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజిటింగ్ గెస్ట్గా మారిన జగన్

**పులివెందుల,ఆగస్ట్ 4, ప్రభాత వార్త**



పులివెందులకు జయంతికి వర్ధంతికి వస్తూ పులివెందుల విజిటింగ్ గెస్ట్గా వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి మారారని పులివెందుల ప్రజలంతా జగన్మోహన్ రెడ్డిని డిసెంబర్ జగన్ అనే ముద్దుగా పిలుచుకుంటున్నారని పులివెందుల ప్రాంత సమస్యల పై తెలుగుదేశం పార్టీకి పూర్తి అవగాహన ఉందనీ తెదేపా సోషల్ మీడియా కన్వీనర్ వర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిషోర్ జడ్పిటిసి ఎన్నికలు జూదగారుల ఆట అని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామననీ ఎక్కడో ఉండి విచక్షణ లేకుండా మాట్లాడడం పద్ధతి కాదన్నారు. కొన్ని దశాబ్దాలుగా వార్డు నుంచి ఎంపీ ముఖ్యమంత్రి వరకు వైఎస్ కుటుంబ సభ్యులు ఉండి కూడా పులివెందుల ప్రాంతంలో సమస్యలు కోకల్లకు ఉన్నాయన్నారు. ఏ మాత్రం బాధ్యత లేకుండా వైకాపా నాయకులు మాట్లాడుతున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాల అమలు అవుతున్నాయని పులివెందులలో కూడా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించామన్నారు. ఎర్రబల చెరువుకు నీళ్ల అందాలంటే ఒక వెంట్ ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ఐదేళ్ల కూడా చేయలేకపోయారని కానీ ప్రజల కోరిన వెంటనే నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాలు వద్దకు వెళ్లి ఒక వెంట్ను ఏర్పాటుకు చర్యలు చేపట్టారని ప్రస్తుతం పనులు కూడా ప్రారంభమయ్యాయి అన్నారు. ఇలా ప్రజల నుంచి ఏ సమస్య వచ్చినా స్పందించి కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోందన్నారు. జమ్మలమడుగు బిజెపి శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి పై అవాకులు చివాకులు మాట్లాడుతున్నారన్నారు. జడ్పిటిసి ఎన్నికలు మారెడ్డి లతారెడ్డి పోటీ చేయడంతో వైసిపి వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని కచ్చితంగా జడ్పిటిసి ఎన్నికల్లో మారేడు లతా రెడ్డి గెలుపు ఖాయమనీ వైకాపా వారికి తగిన బుద్ధి చెప్పడం తధ్యమన్నారు.

## వైభవంగా శ్రీనారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

పూజల్లో పాల్గొన్న వందలాది మంది భక్తులు



పూజల్లో పాల్గొన్న దృశ్యం

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

రూరల్ మండలంలోని పొన్నూటిపాలెం పంచాయితీ పనసమాకుపల్లె గ్రామంలో సోమవారం శ్రీ నారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి ఆలయంలో వేద పండితుల చేత ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు రాజు, పతి, జీవినాయుడు, రమణ, కదిరప్ప, ఆనంద్, రాజ్కుమార్, గ్రామ పెద్దలు పూజలకు హాజరైన ప్రముఖులను ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. రెండు రోజులు పాటు ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సుమారు రూ.50లక్షలతో నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో తంబళ్ళపల్లె మల్లయ్యకొండ మాజీ ఛైర్మెన్ కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, చార్టర్డ్ అకౌంటెంట్ పసుపులేటి శశి కుమార్, లావణ్య, బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్, మాజీ సైనికులు శివా రెడ్డి, నియోజకవర్గంలోని వివిద పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్చినబాబు, దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో ప్రథమ విజేతగా పీలేరు జట్టు



విజేతలకు ట్రోఫీలు అందిస్తున్న ఐక్య పాధ్యాయ సంఘం నాయకులు

**పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త :**

పీలేరు లో జరిగిన ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో పీలేరు జట్టు ప్రథమ విజేతగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు క్రికెట్, చదరంగం పోటీలు జరిగాయి. సోమవారం ఈ పోటీలలో ప్రథమ స్థానంలో పీలేరు జట్టు విజయం సాధించి మొదటి బహుమతిని, రాజంపేట జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ జోహర్ అందుకున్నారు. అలాగే చదరంగం పోటీలలో రాజంపేటకు చెందిన నాగేంద్ర ప్రథమ బహుమతిని, కలకడకు చెందిన సుబ్బరాయుడు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, జాబీర్ ల చేతుల మీదుగా ట్రోఫీలను బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా స్నేహభావం, మానసిక ఉల్లాసం సమకురుతాయని చెప్పారు. ప్రతి సంవత్సరం కూడా క్రమం తప్పకుండా ఉపాధ్యాయ క్రీడా పోటీలు ఒక్కొక్కసారి ఒక్కొక్క ప్రాంతంలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, ట్రెజరర్ బి. చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు అక్రమ్ బాష, రమణమూర్తి, జిల్లా క్రీడా విభాగం కన్వీనర్ సుధాకర్, వ్యాయామ సీనియర్ ఉపాధ్యాయులు నరసరాజు, వివిధ మండలాల నాయకులు పీరయ్య, వెంకటరమణ, విజయ్ కుమార్, రాజు , ఆదర్శ పాఠశాలల రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ ,వివిధ ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మౌలిక వసతులకు నోచుకోని పెన్నానగర్ ప్రాంత ప్రజలు

**ప్రొద్దుటూరు ఆగస్టు 4 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం సోమలవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నా నగర్ ప్రాంత వాసులకు మౌలిక వసతులు లేమి కారణంగా రోడ్లన్నీ మురికి నీటమయం అయ్యాయని ఇంతవరకు పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఆ ప్రాంత ప్రజలు చేసిన పాపమేమని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎస్ ఇర్ఫాన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మురికి నీటిమయమైన పెన్నా నగర్ రోడ్లను పరిశీలిస్తూ ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నా నగర్ దర్గా సెంటర్ ప్రాంతంలోని వీధులలో కాలువలు నిర్మించకపోవడంతో మురికి లేదు వీధుల గుండా ప్రవహించడంతో ఆ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు ఇలాంటి స్థితిలో ప్రజలు ఎలా జీవించగలరని ఆయన ఘాటుగా పాలకులను ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తుంటే పాలకులు అధికారుల అలసత్వం అర్థమవుతుందన్నారు. ఎన్నికలకు ముందు మాత్రమే నేతలకు ప్రజలకు గుర్తుకు వచ్చి వరాల గుప్పిస్తారని గెలిచిన అనంతరం ప్రజలను పట్టించుకునే నాధుడే లేరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రధానంగా ఇక్కడ మురుగునీటి సమస్య ఎక్కువగా ఉందని కనీసం పంచాయితీ అధికారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడం దారుణం అన్నారు. మురుగునీరు ప్రవహిస్తుండడం వల్ల దుర్గంధం వెదజల్లుతూ దోమలకు పందులకు ఆవాసాలుగా తయారయ్యాయని దీంతో ప్రజలకు చిన్నారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు ములుగు కాలువల లేనితో త్రాగునీరు కూడా కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అదే సమయంలో ప్రజలకు ప్రతి ఇంటి నుండి 2000 రూపాయలు వసూలు చేసి ఇస్తే గాని కాలువలు రోడ్లు వేయలేమని చెప్పడం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తందన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలకు ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో తాము పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పెన్నా నగర్ వాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**దువ్వూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఈ.బయనపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు అయినట్లు ఏఎస్ఐ భూషణం తెలిపారు. బయనపల్లె గ్రామానికి చెందిన చిన్న నరసింహులు, నరహరి అనే వ్యక్తులు మోటార్ సైకిల్పై వెళుతుండగా వెనుకవైపు నుంచి టెంపో వాహణం ఢీ కొంది. ఇందులో ఒకరికి ఎక్కువ గాయాలు కాగా అతనిని ముందుగా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి ప్రొద్దుటూరుకు తీసుకువచ్చి మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నరహరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిత్యం జ్ఞాన,యోగ, ధారణ, సేవల ద్వారా మనోధైర్యం పెరుగుతుంది

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగష్టు 4, ప్రభాతవార్త :**

ప్రతినిత్యం జ్ఞాన,యోగ, ధారణ, సేవల ద్వారా మనోధైర్యం పెరుగుతుందని తపో మూర్తి బికె లీలా దీది అన్నారు. సోమవారం స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవనంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ స్నేహ మిలనం కార్యక్రమాన్ని బెంగళూరు నుండి విచ్చేసిన ఆంధ్ర కర్ణాటక సబ్ జోన్ డైరెక్టర్ తపో మూర్తి బికె లీలా దీది బికె శాంత ,సుశీల, సౌజన్యలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. తపో మూర్తి బికె లీలా దీది మాట్లాడుతూ భారతీయ ప్రాచీన గృహస్థ ధర్మానికి చెందిన రాజయోగం యొక్క విశిష్టతను తెలుపుతూ, 80 సంవత్సరాల క్రితం ఉన్న ఉమ్మడి కుటుంబాలు కుటుంబంలో అన్యోన్యతలు, ఆప్యాయనురాగాలు ప్రేమలు, విలువలు, ఇప్పటి కుటుంబ వ్యవస్థలో నానాటికి కనుమరుగైపోతున్నాయని తెలిపారు. పవిత్ర గృహస్థ ధర్మానికి చెందిన రాజయోగం మానవ హితానికి, మనో వికాసానికి, స్వీయ ఉన్నతికి, జీవన సమతుల్యతకు, ఓ అద్వితీయమైన దివ్య ఔషధం అని తెలిపారు. కుటుంబ విలువలు సత్సంబంధాలు, సుఖసంతోషాలు, బాంధవ్యాలతో మిళితమైనా ఈ రాజయోగ జీవనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. రాజయోగంలోని మన్మనాభవ ప్రక్రియ ద్వారా నస్వరమయ్యే శరీరంపై మమత్వం తొలగుతుందని, కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలు, తొలుగుతాయని తద్వారా సర్వ మానసిక, శారీరక, రుగ్మతలు, తొలుగుతాయని ఆత్మచింతనా, మనోనిచ్ఛలతతో పరమేశ్వరున్ని ధ్యానించటం వల్ల మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. ప్రతినిత్యం జ్ఞాన,యోగ, ధారణ, సేవలతో జీవితంలో ఎదురయ్యే పలుసవాళ్లను, ఊహించని పరిణామాలను, తట్టుకునే మనోబలం, ఆత్మస్థైర్యం, స్వీయ క్రమశిక్షణను, పెంచుకోవచ్చన్నారు. అనంతరం శ్రావనమాసం సందర్భంగా ఆరావళీ పర్వతాల నుండి తెచ్చిన యజ్ఞోపవీతమైన పవిత్ర కంకణాలను, రక్షలను లీలా దీది ప్రతి ఒక్కరికి కట్టారు. అందరికీ పవిత్ర దృష్టిని ఇస్తూ లీలా దీదీ రాజయోగ సాధన చేయించారు. కుమారి సుష్మ తన కూచిపూడి నృత్యంతో అందరినీ అలరించింది.



## వైభవంగా బోయకొండమ్మ విగ్రహ ప్రతిష్ట..

**సుండుపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన బోయకొండమ్మ, పోతురాజు, సింహ బలిపీఠం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, మృత్య గ్రహణం, కలశ స్థాపన పూజలు, కుంకుమార్చన, అభిషేకం, వేద పారాయణం, జలాదివాస షోడ షోప చార పూజలు, లక్ష్మీ దుర్గ చండీ హోమములు, మంగళహారతి పూజలు చేశారు.ఈ కార్యక్రమాన్ని విగ్రహ దాతలు గురిగింజ కుంట రమణ నాయుడు కుమారులు అరుణ్ నాయుడు, అశోక్ నాయుడు వారిచే విగ్రహ ప్రతిష్ట నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీ వీరభద్రస్వామికి ప్రత్యేక అలంకరణ

**చాపాడు, ఆగస్టు 4,ప్రభాతవార్త:**



మండలంలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణ మాస రెండవ సోమవారం లో భాగంగా శ్రీ వీరభద్రస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ పేర్కొన్నారు. శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో స్వామి వారికి అర్చకులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు స్వామి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, వేదపండితులు నరేంద్ర శర్మ, ఆలయ అర్చకులు భరత్ కుమార్ శర్మ, ప్రసాద్,గోవిందు, ఆలయ సిబ్బంది శ్వేత, రాజు,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరటి మొక్కల నరికివేతపై చర్యలు తీసుకోవాలి

**మైదుకూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త :**

మైదుకూరు మండలం లోని వనిపెంట ఏరియా బొంచనపల్లి గ్రామంలో శని వారం రాత్రి రైతు యన్నం.దేవదాస్ పొలంలో అరటీ మొక్కల నరికి వేతపై ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి రైతుకు న్యాయం చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గకార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు ,సమితి మైదుకూరు పట్టణ కార్యదర్శి కానగదురు రామ్మోహన్ తో కలిసి నరికిన అరటి మొక్కల పొలాన్ని రైతు యన్నం దేవ దాస్ తండ్రి సాల్మన్, రైతు భార్య సుహాసిని తో కలసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మొక్కలను నరకడం భావ్యం కాదని ఇటువంటి భవిష్యత్తులో జరగకూడదు అనుకుంటే ప్రభుత్వ అధికారులు సమగ్రమైన విచారణ చేసి రైతుకు నాయమైనపంట నష్ట పరిహారం అందజేసి భవిష్యత్తులో మరి ఎవరు కూడా ఇటువంటి పనులకు పాల్పడకుండా ఉండే విధంగా ప్రభుత్వం వారిపైకఠిన శిక్ష అమలు చేయాలని కోరారు.



## ఘనంగా వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

**తంబళ్లపల్లె ఆగస్టు4. ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీ చిన్న మాచిరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన వీరభద్ర స్వామి ఆలయంలో మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్స వాలను కన్నెమడుగు దాయాదులు, గ్రామస్తులు వైభవంగా నిర్వహిస్తున్నారు.మహోత్స వాలలో భాగంగా సోమవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, యాజమాన సంకల్పం,పంచ గవ్యం, యాగశాల పూజ, రెండవ కాల హోమం,గణపతి, మూర్తి హోమం,కళా హోమం,స్పర్శా పూజలు చేసి ప్రాణ ప్రతిష్టాపన చేసారు. అనంతరం యాజమాన శస్త్ర, వస్త్ర సమర్పణ, విశేష ద్రవ్యాహుతి, మహా పూర్ణాహుతి, గోపూజ, మహా మంగళ హారతి, యత్రాధనం పూజలు చేసి మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారాకనాథ రెడ్డి,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి విగ్రహా ప్రతిష్టాపన, కుంభాభిషేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

